శుభోదయ

www.dainamicnews.com

# డైనమిక్

ప్రజల కోసం - ప్రగతి కోసం

dianamicnews Tv
dianamicnews.epaper.com

తెలంగాణా- ఏపి | సంపుటి : 1 | సంచిక : 175 | పేజీలు : 4 | ఎడిటర్ : పర్వతం పరమేష్ | ఆదివారం 4 అక్టోబర్ 2026 | వెల : 4/-



విలేకరులు కావలెను

తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న డైనమిక్ దినపత్రికలో అన్ని మండలాల వారీగా విలేకరులు కావలెను.

డైనమిక్

CELL : 96523 03089


## వాయుసేనకు ప్రతి ఏటా 36- 40 విమానాలు అవసరం



- ఫైటర్ స్క్వాడ్రన్ల సంఖ్య తగ్గిపోవడంపై ఐఏఎఫ్ చీఫ్ ఏపీ సింగ్ ఆందోళన
- దేశ సైనిక బలం విషయంలో వాయుసేన చాలా కీలకమని వెల్లడి
- ఏఐ ద్వారా ఎయిర్‌ఫోర్స్‌ను బలోపేతం చేస్తామని ప్రకటన
- "అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ ఐదో తరం ఫైటర్ ప్రోగ్రామ్‌లో జాప్యం జరిగితే మనం ఇతర ప్రత్యామ్నాయాలకు మళ్లాల్సి ఉంటుంది.

# ఆస్పత్రుల నిర్మాణాల్లో వేగం పెంచండి

- విద్యా, వైద్యంపై జిల్లాల వారీగా ప్రతి వారం సమీక్షించాలి
- డిసెంబరులో భారత్ ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్..
- ఆస్పత్రుల నిర్మాణం పూర్తయ్యే నాటికి సిబ్బంది నియామకాలు పూర్తి చేయాలని మార్గనిర్దేశం
- విద్య, వైద్య శాఖలపై సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి
- ప్రభుత్వ ఆస్పత్రులు, పాఠశాలల్లో సౌకర్యల కల్పనపై అధికారులకు దిశానిర్దేశం
- సీజనల్ వ్యాధులపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- ప్రభుత్వ ఆస్పత్రుల్లో అవసరమైన అత్యాధునిక పరికరాలను కొనుగోలు చేయాలి
- గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లు, అతిథులు, పెట్టుబడుల విషయంలో పకడ్బందీగా ప్రణాళికలు సిద్ధం చేయాలి



హైదరాబాద్

విద్యా, వైద్యంపై జిల్లాల వారీగా అధికారులు ప్రతి వారం సమీక్షించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో విద్యా, వైద్యంపై సీఎంవో అధికారులతో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. నిర్మాణంలోని ప్రధాన ఆస్పత్రులపై సీఎం ఆరా తీశారు. ఎల్బీనగర్, అల్వాల్, వరంగల్, ఉస్మానియా ఆస్పత్రుల పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణం వేగవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు. ఎల్బీనగర్, అల్వాల్ టిమ్స్ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆస్పత్రుల నిర్మాణం పూర్తయ్యే నాటికి సిబ్బంది నియామకాలు పూర్తి చేయాలని మార్గనిర్దేశం చేశారు. వైద్యులు, ఇతర సిబ్బంది అవసరాలను ముందుగానే గుర్తించాలని సీఎం సూచించారు. అత్యాధునిక వైద్య పరికరాల కొనుగోలును వేగవంతం చేయాలని నిర్దేశించారు. ఆయా ఆస్పత్రులు పూర్తయ్యే నాటికి అన్ని వైద్యసేవలు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలని దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లను అధికారులు - మిగతా3లో

## కళ్యాణ లక్ష్మి పథకం స్థానంలో..

# బంగారం







- 'తులం బంగారం' పథకం అమలుకు ప్రభుత్వం లైన్ క్లియర్..!
- తులం బంగారం పథకం అమలుకు రేవంత్ సర్కార్ సిద్దమవుతున్నట్లు తెలుస్తోంది
- ఈ స్కీమ్ ఎప్పుడెప్పుడు అమలు చేస్తారా? అని ప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్నాయి
- దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకం మొదలుపెట్టాలని భావిస్తోంది
- దసరా సందర్భంగా ఈ స్కీమ్ ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్దమైంది



## అంతా బాగుందనుకుంటే ప్రమాదమే..

- రానున్న ఆర్థిక సవాళ్లపై ఆర్‌బీఐ గవర్నర్ వార్నింగ్
- ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి పెరుగుతోందన్న ఆర్‌బీఐ గవర్నర్
- ఆర్థిక ముప్పులపై ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలన్న మల్హోత్రా
- ప్రపంచ దేశాల మధ్య విభేదాలు పెరుగుతున్నాయని వెల్లడి
- వాణిజ్య ఆంక్షలు, సరఫరా సమస్యలు ప్రభావం చూపుతున్నాయని ప్రకటన
- ఆర్థిక సమస్యలు ఒక్కసారిగా బయటపడొచ్చని హెచ్చరిక

# ప్రయాణికులకు ఎంతో సౌకర్యం

- మెట్రోలో మంత్రుల బృందం
- బేగంపేట నుంచి జూబ్లీ చెక్‌పోస్ట్ వరకు ప్రయాణం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు మెట్రోలో ప్రయాణం
- కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన ఉమ్మడి పాస్ విశేషాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రయాణించినట్లు మంత్రుల బృందం తెలిపింది.



హైదరాబాద్

హైదరాబాద్ మెట్రోలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ప్రయాణించారు. నగర ప్రయాణికుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన మెట్రో-ఆర్టీసీ కామన్ పాస్ విశేషాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మంత్రుల బృందం బేగంపేట నుంచి జూబ్లీ చెక్‌పోస్టు వరకు ప్రయాణం చేశారు. ఈ సందర్భంగా ప్రయాణికులపై ఆర్థిక భారం పడకుండా కాంబో పాస్ తీసుకొచ్చినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆర్టీసీ-మెట్రో కామన్ పాస్‌తో ప్రయాణం మరింత సులభమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మెట్రో, ఆర్టీసీ సేవల సమన్వయంతో ప్రయాణికులకు ఎంతో సౌకర్యమని తెలిపారు. మెట్రో దిగిన తర్వాత బస్సు కోసం ప్రయాణికులకు ఇక అయోమయం ఉండదన్నారు. ఒకే పాస్‌తో మెట్రో, ఆర్టీసీ ప్రయాణం ప్రయాణికులకు సౌకర్యవంతమైన విధానమని ఆయన కొనియాడారు. కామన్ పాస్ చాలా మంచి, అనుకూలమైన - మిగతా3లో



## ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో నీటి కొరత

- తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- యాసంగిలో తక్కువ నీటితో పండే పంటల వైపు రైతులు మళ్లాలని సూచించారు.
- పప్పుధాన్యాలు, నూనెగింజల సాగును అన్నదాతలు ప్రోత్సహించాలి
- రైతు నేస్తం 109వ ఎపిసోడ్‌లో రబీ విత్తన పంపిణీని ప్రారంభిస్తాం
- కొన్ని రకాల విత్తనాలకు వందశాతం సబ్సిడీ..

హైదరాబాద్

ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో నీటి కొరత ఉందని తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. యాసంగిలో తక్కువ నీటితో పండే పంటల వైపు రైతులు మళ్లాలని సూచించారు. స్వల్పకాలిక.. తక్కువ పెట్టుబడి పంటలను ఎంచుకోవాలని నిర్దేశించారు. శనివారం సచివాలయంలో మీడియాతో మంత్రి తుమ్మల మాట్లాడారు. పప్పుధాన్యాలు, నూనెగింజల సాగును అన్నదాతలు ప్రోత్సహించాలని పేర్కొన్నారు. రైతు నేస్తం 109వ ఎపిసోడ్‌లో రబీ విత్తన పంపిణీని - మిగతా3లో

## ఆ ఎన్నికలన్నీ చట్టవిరుద్ధమే



- లోక్‌సభ, అసెంబ్లీలను రద్దు చేయాలి'
- కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే సంచలన డిమాండ్
- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సంచలన ఆరోపణలు
- దేశంలో అన్ని ఎన్నికలు చట్టవిరుద్ధంగానే నిర్వహిస్తున్నారని వ్యాఖ్యలు
- లోక్‌సభ, అసెంబ్లీలను రద్దు చేసి బ్యాలెట్ పేపర్ పద్ధతిలో మళ్లీ ఎన్నికలు జరపాలని డిమాండ్

## అమిత్ షా తెలంగాణ పర్యటన రద్దు



- చివరి నిమిషంలో కీలక నిర్ణయం!
- తొలుత అక్టోబర్ 4న పర్యటనకు ఖరారైన షెడ్యూల్
- మెదక్, కరీంనగర్‌లో పర్యటనకు ఏర్పాట్లు పూర్తి
- షెడ్యూల్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- నిరాశలో బీజేపీ శ్రేణులు



## దేశవ్యాప్త నిరసనలను ఒకే వేదికపైకి తెచ్చేందుకు రాహుల్ శ్రీకారం

- 'సత్యాగ్రహ' డిజిటల్ ప్లాట్‌ఫామ్ ప్రారంభం
- కీలక నిర్ణయం తీసుకున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ
- దేశవ్యాప్త నిరసనలను ఒకే వేదికపైకి తెచ్చేందుకు సత్యాగ్రహ డిజిటల్ ప్లాట్‌ఫామ్ స్టార్ట్
- ఒంటరిగా వినిపించే గొంతుక అణిచివేతకు గురవుతుంది : రాహుల్

# అనారోగ్యంతో మృతి చెందిన ఉపాధ్యాయ కుటుంబానికి రూ.6 లక్షల చేయూత

**శుభోదయ డైనమిక్ -- మునగాల** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కార్యకర్త, మునగాల తెలంగాణ రాష్ట్ర నమూనా పాఠశాలలో పీజీటీ (ఇంగ్లీష్)గా పనిచేసిన కొండేటి సైదులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కుటుంబ సంక్షేమ నిధి నుంచి రూ.6 లక్షల చెక్కును రాష్ట్ర అధ్యక్షులు చావా రవి అందజేశారు.మునగాల నమూనా పాఠశాలలో నిర్వహించిన సంతాప కార్యక్రమంలో సైదులు సతీమణి నాగలక్ష్మికి చెక్కును అందించారు. ఈ సందర్భంగా చావా రవి మాట్లాడుతూ.. "ఒక్కరి కోసం అందరం.. అందరి కోసం ప్రతి ఒక్కరం" అనే నినాదంతో మూడు సంవత్సరాల క్రితం ప్రారంభించిన కుటుంబ సంక్షేమ నిధి ద్వారా ఇప్పటివరకు 65 మందికి పైగా మృతి చెందిన ఉపాధ్యాయుల కుటుంబాలకు రూ.6 లక్షల చొప్పున, సుమారు రూ.4.02 కోట్ల ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. కుటుంబ పెద్దను కోల్పోయిన కుటుంబాలకు మానవతా దృక్పథంతో అండగా నిలవడమే ఈ పథకం ఉద్దేశమని పేర్కొన్నారు.కుటుంబ సంక్షేమ నిధి పథకాన్ని క్రమశిక్షణతో



నిర్వహిస్తూ మృతి చెందిన ఉపాధ్యాయుల కుటుంబాలకు అండగా నిలుస్తున్నామని ఎఫ్‌డబ్ల్యూఎఫ్ చైర్మన్, టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. రాజశేఖర్ రెడ్డి తెలిపారు.సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ మాట్లాడుతూ, తన 30 ఏళ్ల రాజకీయ జీవితంలో ఒక సంఘం రూ.6 లక్షల ఆర్థిక సహాయం అందించడం చూడలేదని, టీఎస్‌యూటీఎఫ్ చేస్తున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పి. వెంకటేశం, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చెన్నయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్. అనిల్ కుమార్, టీఎస్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొండయ్య, జిల్లా నాయకులు పి. శ్రీనివాస్ రెడ్డి, వెంకటయ్య, నాగేశ్వరరావు, లాలూ, రమేష్, పాండురంగాచారి, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ జిల్లా కన్వీనర్లు రమేష్, నరసింహ, మునగాల నమూనా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరబాబు, కరివీరాల నమూనా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సాయేశ్వరి, టి.ఎ. జనార్దన్, మండల బాధ్యులు సత్తార్, శ్రీనివాస్, మైసయ్య, సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రూల్స్ అధిగమిస్తే కఠిన చర్యలు తప్పవు... కుషాయిగూడ ట్రాఫిక్ సీఐ నరేందర్ రావు

**కుషాయిగూడ, అక్టోబర్ 03 శుభోదయ డైనమిక్** : ప్రజలు, వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ అధిగమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కుషాయిగూడ ట్రాఫిక్ సీఐ సి.హెచ్.నరేందర్ రావు హెచ్చరించారు. కుషాయిగూడ ట్రాఫిక్ పోలీసు స్టేషన్ పరిధిలోని కుషాయిగూడ, చక్రీపురం, ఈసీఐఎల్ చౌరస్తా, రాధిక చౌరస్తా, కుషాయిగూడ మార్కెట్, బస్ స్టాప్, రాధిక దమ్మాయిగూడ ప్రధాన రహదారి, ఏ.ఎస్.రావు నగర్ ప్రధాన రహదారి వెంబడి ఉన్న షాపింగ్ మాల్స్, వాణిజ్య సముదాయాలు, బార్లు రెస్టారెంట్లు, మద్యం షాపులు తదితర షాపుల ఓనర్లు తమ వినియోగదారుల వాహనాలను తమతమ పార్కింగ్ స్థలాల్లో పార్కింగ్ చేయించుకోవాలని సూచించారు. ఎవరైనా సరే ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ తమ గమ్య స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కుషాయిగూడ ట్రాఫిక్ సీఐ సి.హెచ్.నరేందర్ రావు, ఎస్సై మధు ల ఆధ్వర్యంలో రాధిక చౌరస్తాలో వాహన తనిఖీలు నిర్వహించారు. సుమారు 50 పైగా హెల్మెట్, లైసెన్స్ లేకుండా, నో పార్కింగ్ లో పార్కింగ్ చేయడం వంటి కేసులు నమోదు చేశామని తెలిపారు.వాహనదారులు తప్పకుండా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించి ట్రాఫిక్ సిగ్నల్స్ గమనిస్తూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనాలు నడపాలని కోరారు. ముఖ్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకూడదని అతివేగంగా వాహనాలు నడుపుతూ డ్రంక్ డ్రైవ్ లో పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మితిమీరిన వేగం వల్ల ఇతరులకు కూడా నష్టం వాటిల్లుతుందన్నారు. వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ప్రయాణాలు సాగించాలని కోరారు. మీకోసం మీ కుటుంబ సభ్యులు ఇంటి వద్ద వేచి చూస్తారని, మద్యం సేవించి అతివేగంగా వాహనాలు నడిపి తమ విలువైన ప్రాణాలు పోగొట్టుకోవద్దని, మీ కుటుంబ సభ్యులకు దూరం కావొద్దన్నారు. అలాగే రోడ్డుపై ఇతరుల ప్రాణాలకు హాని కలిగించొద్దని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా సరే ట్రాఫిక్ రూల్స్ అధిగమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కుషాయిగూడ ట్రాఫిక్ సీఐ నరేందర్ రావు వాహనదారులను హెచ్చరించారు.



# మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా వైద్య బోర్డు పరిశీలనలో 5 సరోగసీ దరఖాస్తుల్లో 3 ఆమోదం

**మేడ్చల్--మల్కాజిగిరి, అక్టోబర్ 3 శుభోదయ డైనమిక్** : మేడ్చల్-- మల్కాజ్ గిరి జిల్లాలో జిల్లా స్థాయి అసిస్టెడ్ రీప్రొడక్టివ్ టెక్నాలజీ (ఏఆర్టి) మరియు సరోగసీ బోర్డుకు సమర్పించిన ఐదు సరోగసీ దరఖాస్తుల్లో మూడు దరఖాస్తులను బోర్డు ఆమోదించింది. వైద్య, చట్టపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకుందని జిల్లా వైద్య శాఖ తెలిపింది.జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ కె. ఆనంద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రతి దరఖాస్తును వైద్య అవసరం, చట్టబద్ధ నిబంధనలకు అనుగుణత, పారదర్శకత, నైతిక ప్రమాణాలు, ఉద్దేశిత తల్లిదండ్రులు మరియు శిశువు దీర్ఘకాలిక సంక్షేమం వంటి అంశాల ఆధారంగా పరిశీలించామనీ పేర్కొన్నారు. గర్భధారణకు సంబంధించిన సమస్యలు,దరఖాస్తుదారురాలి గర్భం దాల్చే సామర్థ్యం, ప్రత్యామ్నాయ చికిత్సా మార్గాల లభ్యత, సాధ్యాసాధ్యాలపై నిపుణుల వైద్య అభిప్రాయాలను బోర్డు పరిగణనలోకి తీసుకునీ గైనకాలజిస్ట్ డాక్టర్ మాధవీలత, పీడియాట్రిషియన్ డాక్టర్ శివ కిరణ్ చర్చల్లో పాల్గొని తమ వైద్యపరమైన అభిప్రాయాలను అందించగా ఈ సమావేశంలో మొత్తం ఐదు దరఖాస్తులను పరిశీలించామని దరఖాస్తుదారుల అర్హత, వైద్య అవసరాలు, సంబంధిత పత్రాలు, సరోగసీ (రెగ్యులేషన్) చట్టం--2021లో పేర్కొన్న ఇతర నిబంధనలను పరిశీలించిన అనంతరం మూడు దరఖాస్తులను బోర్డు ఆమోదించి, అవసరమైన మెడికల్ సర్టిఫికెట్లను జారీ చేశామని తెలిపారు. సరోగసీ ప్రక్రియలో అక్రమాలు, దుర్వినియోగం, వాణిజ్యపరమైన దోపిడీ జరగకుండా చట్టబద్ధ రక్షణ చర్యలను కచ్చితంగా పాటించాలని బోర్డు స్పష్టం చేసింది. సరోగసీ చట్టబద్ధమైన, నైతిక పరిధిలోనే నిర్వహించాల్సి ఉంటుందని సభ్యులు పేర్కొన్నారు. డాక్టర్ కె. ఆనంద్ మాట్లాడుతూ, దరఖాస్తుదారుల వైద్య పరిస్థితి, అర్హత, చట్టపరమైన పత్రాలను సమగ్రంగా పరిశీలించిన అనంతరమే మెడికల్ సర్టిఫికెట్లు జారీ చేస్తామని తెలిపారు. ప్రతి దరఖాస్తును అత్యంత జాగ్రత్తగా పరిశీలిస్తామని, తల్లి మరియు శిశువు సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు.జిల్లా అధికారులు సరోగసీ (రెగ్యులేషన్) చట్టం--2021 నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తూ, అర్హత కలిగిన దంపతులకు నిర్దేశిత విధానాల ప్రకారం తగిన వైద్య మరియు నియంత్రణ మార్గదర్శకాలను అందిస్తామని తెలిపారు.



# విద్యుత్ షాక్‌తో మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి ?50 లక్షల పరిహారం ఇవ్వాలి:

## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్, అక్టోబర్ 03 శుభోదయ డైనమిక్** : కాప్రా సర్కిల్ పరిధిలోని రాంకీ--సాజెట్ డంపింగ్ యార్డులో 'బిన్ బిన్' యంత్రం వద్ద విద్యుత్ షాక్‌కు గురై శివ మృతి చెందిన ఘటనపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఘటనాస్థలిలో ఆయన ధర్నా నిర్వహించి, మృతుడి కుటుంబానికి తక్షణ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.శివ కుటుంబానికి ?50 లక్షల పరిహారం అందించడంతో పాటు కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం లేదా స్థిరమైన జీవనోపాధి కల్పించాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి, నిర్లక్ష్యం జరిగినట్లు తేలితే సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్, యంత్రాల నిర్వహణ సంస్థ ప్రతినిధులు, ఇతర బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.డంపింగ్ యార్డులో భద్రతా ప్రమాణాల అమలుపై కూడా ఎమ్మెల్యే ప్రశ్నలు లేవనెత్తారు.



యంత్రాలు, విద్యుత్ వైరింగ్, ఎర్తింగ్ వ్యవస్థలు, ఇతర భద్రతా ఏర్పాట్లను తక్షణమే తనిఖీ చేయాలని సూచించారు. కార్మికులకు అవసరమైన రక్షణ పరికరాలు అందించి, వాటిని తప్పనిసరిగా వినియోగించేలా అధికారులు పర్యవేక్షించాలని కోరారు.డంపింగ్ యార్డులోని యంత్రాలు, విద్యుత్ వ్యవస్థలు, పని ప్రదేశాల్లో ఉన్న లోపాలను వెంటనే గుర్తించి సరిచేయాలని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా కఠినమైన భద్రతా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు."శివ కుటుంబానికి న్యాయం జరిగే వరకు మా పోరాటం కొనసాగుతుందని అన్నారు.

# నేరేడుచర్లలో జనసేన ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం



**శుభోదయ డైనమిక్ ,నేరేడుచర్ల** నేరేడుచర్లలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. పార్టీ ఇన్‌చార్జ్ సరికొప్పుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి హుజూర్‌నగర్ కో-ఆర్డినేటర్లు యడమ రాజేష్, పనుతుల జయరాం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల విధానం, ఓటర్ల నమోదు, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన కార్యాచరణపై పార్టీ నాయకులు, కార్యకర్తలకు వివరించారు. ఉమ్మడి వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గాదల శ్రీనివాసరావుకు మద్దతుగా సమన్వయంతో పనిచేయాలని నాయకులు సూచించారు.అర్హులైన పట్టభద్రులకు ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలని, యువత ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుగ్గా పాల్గొనేలా ప్రోత్సహించాలని కోరారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు, అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు.కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ సరికొప్పుల విజయలక్ష్మి--నాగేశ్వరరావు, అందే శ్రీను, సైదులు యాదవ్, కొమ్మరాజు శ్రీను, హసన్మియా, సాయి చరణ్, నరేష్ కీసర, మధు, మట్టయ్య, గోపి, వంశీ, మణిబాబు తదితర జనసేన నాయకులు, కార్యకర్తలు, పట్టభద్రులు పాల్గొన్నారు.

# దస్రు కాంగ్రెస్ పార్టీ తీరని లోటు కీసర సంతోష్ రెడ్డి

**శుభోదయ డైనమిక్ న్యూస్ మోతే సెప్టెంబర్ 3** మోతే మండలం రాయకుంట తండా (రామదాస్ తండా )లో అనారోగ్యంతో మరణించిన గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దశ్రు పార్థివ దేహానికి పూలమాలతో నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చిన మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# తెలగరామయ్యగూడెంలో ఘనంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**శుభోదయ డైనమిక్ , నేరేడుచర్ల** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్నె గ్రామ పరిధిలోని తెలగరామయ్యగూడెం, కల్వల్ దిన్నె గ్రామాల్లో శనివారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని రేషన్ కార్డు లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వాళ్లంచట్ల లచ్చయ్య, తోట శ్రీను, గ్రామ ఉపసర్పంచ్ కందుల లలిత ప్రవీణ్, గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు పెరుగు నాగరాజు, నాయకులు కొత్తపల్లి సైదులు, నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు భార్గవ్ సైదులు, వార్డు సభ్యుడు లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కుక్కడపు విష్ణు తదితరులు పాల్గొన్నారు.



# 352 ధాన్యం కొనుగోలు కేంద్రాల గుర్తింపు

## రైతులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలి: కలెక్టర్ పవార్



**శుభోదయ డైనమిక్ న్యూస్ -- సూర్యాపేట బ్యూరో** ఖరీఫ్ 2026--27 సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లను పారదర్శకంగా నిర్వహించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో 352 కొనుగోలు కేంద్రాలు గుర్తించగా, మొదటి దశలో 267 కేంద్రాలను ప్రారంభించేందుకు ప్రతిపాదించినట్లు తెలిపారు.కొనుగోలు కేంద్రాల్లో తూకం యంత్రాలు, తేమ మీటర్లు, గన్నీ సంచులు, టార్పాలిన్లు, హమాలీలు తదితర సదుపాయాలు సిద్ధంగా ఉంచాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే గోదాములకు తరలించేలా చర్యలు తీసుకోవాలని, రవాణా వాహనాలను జీపీఎస్ ద్వారా పర్యవేక్షించాలని ఆదేశించారు.కొనుగోలు వివరాలను ఓపీఎంఎస్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేసి రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలన్నారు. అర్హత కలిగిన సన్న రకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయాలని, అక్రమాలకు పాల్పడితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, పౌరసరఫరాల శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కోదాడలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నూతన ఇన్‌పేషెంట్ విభాగం ప్రారంభం

జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ నరసింహతో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



**కోదాడ శుభోదయ డైనమిక్ వార్త అక్టోబర్ 3** కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా నిర్మాణం చేసిన ఇన్‌పేషెంట్ విభాగాన్ని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహతో కలిసి ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన అనంతరం కోదాడలో ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేసి, నూతన భవన నిర్మాణానికి రూ.26 కోట్లు మంజూరు చేయించడం జరిగిందన్నారు. రూ.26 కోట్లతో చేపట్టిన 100 పడకల ఆసుపత్రి భవన నిర్మాణ పనులు వేగవంతగా జరుగుతున్నాయాన్నారు.ఆసుపత్రి నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి, ప్రస్తుతం ఆసుపత్రి రెనోవేషన్‌తో పాటు నూతనంగా నిర్మాణం చేసిన ఎగ్జిస్టింగ్ బ్లాక్, ఇన్‌పేషెంట్ విభాగం పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. నేటి నుంచి ఆసుపత్రిలో అన్ని వైద్య సేవలు ప్రారంభమయ్యాయని, కోదాడ నియోజకవర్గ ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి మెరుగైన, నాణ్యమైన వైద్యం అందించాలని వైద్యులు, అధికారులకు సూచించారు.
ప్రభుత్వ ఆసుపత్రి లో వైద్య సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రావడంతో కోదాడతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు మరింత చేరువ కానున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ పెండెం వెంకటరమణ, డీసీహెచ్‌ఓ వెంకటేశ్వర్లు, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ దశరథ, డాక్టర్ సుబ్బారావు, డీఎస్పీ

## స్క్రీనింగ్ టెస్ట్ ఏర్పాట్లను పరిశీలించిన సీఐ చరమందరాజు

రేపు గ్రీన్‌వుడ్ స్కూల్‌లో పరీక్ష.. 45 రోజుల ఉచిత శిక్షణకు ఎంపిక




**శుభోదయ డైనమిక్ న్యూస్ హుజూర్‌నగర్** : పోలీస్ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు 45 రోజులపాటు ఉచిత శిక్షణ అందించేందుకు నిర్వహించనున్న స్క్రీనింగ్ టెస్ట్ ఏర్పాట్లను హుజూర్‌నగర్ సీఐ చరమంద రాజు శనివారం పరిశీలించారు. ఆదివారం హుజూర్‌నగర్ పట్టణంలోని గ్రీన్‌వుడ్ స్కూల్‌లో స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించనున్న నేపథ్యంలో పరీక్షా కేంద్రంలో చేపట్టిన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు.ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థులను స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా ఎంపిక చేసి 45 రోజులపాటు ఉచిత శిక్షణ అందించనున్నట్లు సీఐ తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు రాత పరీక్షతోపాటు శారీరక సామర్థ్య పరీక్షలకు అవసరమైన శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. శిక్షణ కాలంలో వసతి, భోజనం కూడా ఉచితంగా కల్పించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షా కేంద్రంలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని సిబ్బందికి సూచించారు. పోలీస్ ఉద్యోగాన్ని లక్ష్యంగా పెట్టుకున్న యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీఐ చరమంద రాజు కోరారు.

## లింగగిరిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

కొత్త కార్డులతో పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు



**శుభోదయ డైనమిక్ న్యూస్ -- హుజూర్‌నగర్ రూరల్** : సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మండలం లింగగిరి గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అర్హత కలిగిన కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సర్పంచ్ మేడి సునీత రమణ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా రేషన్ కార్డులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రజలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ చలమల సతీష్, గ్రామపంచాయతీ కార్యదర్శి మహమ్మద్ సోనుర్, గ్రామపంచాయతీ జీపీఓ కాంపాటి నాగయ్య, హాఫిజా నిజాముద్దీన్, రేషన్ షాపు డీలర్ బీంశెట్టి నవ్య నాగేశ్వరరావు, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్మార్ట్ రేషన్ కార్డులు పొందిన లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందేలా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరారు.

## కాంగ్రెస్ కు మా కుటుంబం నాలుగు తరాలుగా విధేయులం

ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి



**శుభోదయ డైనమిక్ న్యూస్, అక్టోబర్ 03, సూర్యాపేట :**అర్వపల్లి మండలం : కాంగ్రెస్ పార్టీకి తమ కుటుంబం నాలుగు తరాలుగా విధేయులమని, తన అభ్యర్థిత్వంపై అసత్య ప్రచారాలకు తావులేదని నల్లగొండ-ఖమ్మం-వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం అర్వపల్లి శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం, ఓటరు నమోదు ప్రక్రియను ఆయన ప్రారంభించారు. అనంతరం విలేఖరులతో మాట్లాడారు.కాంగ్రెస్ అంతా ఒక్కటే తనకు అవకాశం కల్పించిన కాంగ్రెస్ అధిష్టానానికి, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అంతా ఒక్కటై తన అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసిందని, పార్టీ నిర్ణయాన్ని తమ కుటుంబం ఎప్పుడూ ధిక్కరించలేదన్నారు. తనకు టికెట్ రావడంలో తన తండ్రి, దివంగత మాజీ మంత్రి 'టైగర్ దామన్న' రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆశీస్సులు ఉన్నాయన్నారు. తాను అమెరికాలో ఉన్నత విద్య అభ్యసించి, కెనడా, అమెరికాలో ఆసియాలోనే అతిపెద్ద బ్యాంకుల్లో ఉన్నత స్థాయిలో పనిచేశానని, తండ్రి కోరిక మేరకు 2012 నుండి కాంగ్రెస్ లో చురుకుగా పనిచేస్తున్నానని తెలిపారు. ప్రస్తుతం రైతుగా వ్యవసాయం, డైరీ, చేపల పెంపకం చేస్తున్నానని, యుద్ధరంగంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు.పట్టభద్రులు ఓటర్లుగా నమోదు కావాలి అన్ని పార్టీల కంటే ముందే కాంగ్రెస్ తనను అభ్యర్థిగా ప్రకటించిందని, అర్హత గల పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని కోరారు. ఓటరు నమోదుపై అవగాహన కోసం గ్రామ గ్రామాన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ హెల్ప్ లైన్ ప్రారంభిస్తామన్నారు. తమ ఇలవేల్పు అయిన అర్వపల్లి నరసింహస్వామి ఆశీస్సులతో ప్రచారం ప్రారంభించడం ఆనందంగా ఉందని, ఈ దేవస్థానం అభివృద్ధికి తమ కుటుంబం తరపున 850 ఎకరాల భూమిని దానం చేశామని గుర్తు చేశారు.

## విద్యార్థులకు బూట్లు, బెల్టుల పంపిణీ



శుభోదయ డైనమిక్ న్యూస్ మోతే అక్టోబర్ 3 మోతే: మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బూట్లు, బెల్టుల పంపిణీ కోసం వాటిని ఆయా పాఠశాలల హెచ్‌ఎంలకు మండల విద్యాధికారి కే. గోపాల్‌రావు అందజేశారు. పాఠశాలల వారీగా విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సామగ్రిని అందించి, విద్యార్థులకు సక్రమంగా పంపిణీ చేయాలని హెచ్‌ఎంలకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలతో పాటు, పాఠశాలల్లో క్రమశిక్షణతో కూడిన వాతావరణం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బూట్లు, బెల్టులు అందుబాటులోకి రావడంతో విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## సర్కార్ ఆశయ సాధనలో భాగంగా

లింగగిరిలో నూతన యూత్ కాంగ్రెస్ కమిటీ నియామకం



**శుభోదయ డైనమిక్ న్యూస్ -- హుజూర్‌నగర్ రూరల్**: సర్కార్ ఆశయ సాధనలో భాగంగా సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మండలం లింగగిరి గ్రామంలో నూతన యూత్ కాంగ్రెస్ పార్టీ కమిటీని నియమించారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ గౌరవాధ్యక్షురాలు ఎం.డి. హాఫీజా నిజాముద్దీన్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లమల్ల రాఘవయ్య చేతుల మీదుగా నూతన యూత్ కాంగ్రెస్ కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు.

**నూతన కమిటీ వివరాలు:**
యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు: ఎం.డి. ఆసిఫ్
ఉపాధ్యక్షులు: శీలం సాల్మన్ రాజు
కార్యదర్శి: కీసర నాగరాజు
కార్యవర్గ సభ్యులు: శీలం మహేష్, మేడి మధు

ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన కమిటీ సభ్యులు పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, యువతను కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తామని తెలిపారు. ప్రభుత్వ ఆశయాలు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సర్కార్ సైన్యం, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొని నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు.

## పాఠశాలకు ప్రింటర్ వితరణ...!



**శుభోదయం డైనమిక్ న్యూస్ మఠంపల్లి:** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మంచ్య తండా గ్రామానికి చెందిన రూపావవత్ రవి తన తండ్రి గారైన రూపావత్ మంగతా నాయక్ జ్ఞాపకార్థం రూ 20 వేల ప్రింటర్ను ప్రాథమిక పాఠశాలకు వితరణ చేశాడు. దాతను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రామ్ రెడ్డి, రవి, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

1 కిలో 50 గ్రాముల గంజాయి స్వాధీన





**కుషాయిగూడ, అక్టోబర్ 3 శుభోదయ డైనమిక్** : కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణాపై ఎస్ఓటి, కుషాయిగూడ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన దాడుల్లో ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుంచి 1 కిలో 50 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. దమ్మాయిగూడకు చెందిన బొమ్మని అశోక్ (22) నాగ్‌పూర్ నుంచి ఎంజీబీఎస్ మీదుగా ఈసీఐఎల్ బస్‌స్టాండ్‌కు గంజాయి తీసుకువస్తున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు ఈసీఐఎల్ బస్‌స్టాండ్ వద్ద నిఘా ఏర్పాటు చేసి అతడిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. తనిఖీ చేయగా అతని వద్ద గంజాయి లభించడంతో స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.విచారణలో భాగంగా అశోక్ సెప్టెంబర్ 30న మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌కు వెళ్లి మహమ్మద్ మిజాన్ అనే వ్యక్తి వద్ద నుంచి గంజాయిని తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అనంతరం బస్సులో నాగ్‌పూర్ నుంచి ఎంజీబీఎస్ చేరుకుని, అక్కడి నుంచి ఈ పి ఐ ఎల్ బస్‌స్టాండ్‌కు వచ్చినట్లు వెల్లడించాడు. నిందితుడిని కోర్టులో హాజరుపరచగా, మేజిస్ట్రేట్ 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించినట్లు పేర్కొన్నారు.కేసుపై తదుపరి దర్యాప్తుచేస్తున్నట్లు దర్యాప్తు అధికారి: ఎన్. సుధాకర్ రెడ్డి తెలిపారు. ఈ గంజాయిని పట్టుకున్న బృందంలో లోఎస్ఐలు సాయిలు, హెడ్ కానిస్టేబుల్, శ్రీనివాస్, మరియు పోలీసులు వెంకటేష్, సాహెబ్ పాల్గొన్నట్లు తెలిపారు.

## ప్రభుత్వ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి




**నడిగూడెం శుభోదయ డైనమిక్ వార్త అక్టోబర్ 3** ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సదుపాయాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని మంచి ఫలితాలు సాధించాలని సూర్యాపేట జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారిణి బి. సులోచనారాణి సూచించారు. శనివారం నడిగూడెం కేఎల్ఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు ఉచిత యూనిఫాంలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం రాత పుస్తకాలు, యూనిఫాం, షూస్, బెల్ట్, ఐడీ కార్డు, బ్యాగులు అందిస్తోందన్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు హాజరై అందుబాటులో ఉన్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
అనంతరం అధ్యాపకులు డాక్టర్ కొల్లు శ్రీనివాస్ రూపొందించిన ఉచిత రాజనీతి శాస్త్ర స్టడీ మెటీరియల్‌ను ఆవిష్కరించి విద్యార్థులకు అందజేశారు. పరీక్షల్లో మంచి మార్కులు సాధించేందుకు ఈ మెటీరియల్ ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డి. విజయ నాయక్, అధ్యాపకులు డాక్టర్ జాన్ పాషా, కృష్ణ, మహేష్, ఈశ్వర్, నాగరాజు, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, తేజశ్రీ, రజిత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 6న సూర్యాపేట జిల్లాలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పర్యటన

ఎస్.ఎం.పేటలో కమ్యూనిటీ కిచెన్‌కు శంకుస్థాపన -- పులిచింతల జలవిద్యుత్ ప్రాజెక్ట్ పరిశీలన



**శుభోదయ డైనమిక్** -- మునగాల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌లతో కలిసి ఈ నెల 6న సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో పర్యటించనున్నారు.మంగళవారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయం నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి 10.45 గంటలకు సూర్యాపేట జిల్లా మునగాల మండలం ఎస్.ఎం.పేట సమీపంలోని హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులతో సమావేశమవుతారు.ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఎస్.ఎం.పేటలో హరేకృష్ణ మిషన్ ఆధ్వర్యంలో నిర్మించనున్న కమ్యూనిటీ కిచెన్‌కు శంకుస్థాపన చేసి, ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారు.మధ్యాహ్నం 12.10 గంటలకు ఎస్.ఎం.పేట నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి 12.30 గంటలకు పులిచింతల జలవిద్యుత్ ప్రాజెక్ట్ సమీపంలోని హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. 12.40 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు జెన్‌కోకు చెందిన పులిచింతల జలవిద్యుత్ ప్రాజెక్ట్‌ను సందర్శించి, జెన్‌కో, నీటిపారుదల శాఖ అధికారులతో సమావేశమవుతారు. అనంతరం మధ్యాహ్నం 2.15 గంటలకు పులిచింతల నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి సాయంత్రం 3 గంటలకు హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు.

## వనభోజనాల నేపథ్యంలో రోడ్డుకు అడ్డుగా ఉన్న చెట్ల తొలగింపు



**శుభోదయం డైనమిక్ -- మఠంపల్లి** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రంలో ఆదివారం (అక్టోబర్ 4) నిర్వహించనున్న వనభోజనాల మహోత్సవాన్ని దృష్టిలో ఉంచుకొని బైపాస్ రోడ్డు నుంచి గ్రేట్ గోల్డ్ రోడ్డు వరకు రోడ్డుకు ఇరువైపులా పెరిగి రహదారిలోకి వచ్చిన చెట్ల కొమ్మలను తొలగించారు.రోడ్డులో సగభాగం వరకు చెట్లు విస్తరించడంతో వాహనదారులు, ఫ్యాక్టరీ కార్మికులు, రైతులు, కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వనభోజనాల కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగించే అవకాశం ఉండటంతో ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టారు.చెట్ల కొమ్మలను తొలగించి రహదారిని వాహనాల రాకపోకలకు అనుకూలంగా మార్చిన సర్పంచ్ ఏసుమల్ల వీరలక్ష్మి పాపయ్యకు ఫ్యాక్టరీ కార్మికులు, రైతులు, కూలీలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

